# Official Spokesperson's response to media queries on the terrorist attack in Logar, Afghanistan

May 05, 2021

# అఫ్ఘనిస్తాన్‌లోని లోగర్‌లో ఉగ్రవాద దాడుల గురించి మీడియా ప్రశ్నలపై అధికార ప్రతినిధి స్పందన

మే 05, 2021

**అఫ్ఘనిస్తాన్‌లోని లోగర్‌లో ఉగ్రవాద దాడుల గురించి మీడియా ప్రశ్నలపై అధికార ప్రతినిధి ఈ విధంగా స్పందించారు:**

"రంజాన్ మాసంలో అఫ్ఘనిస్తాన్‌లోని లోగార్ ప్రావిన్స్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని భారత్ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ ఘటనలో 21 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడంతో పాటు 100 మంది పైగా గాయపడ్డారు. ఈ విషాద సమయంలో అఫ్ఘనిస్తాన్ ప్రజలు, బాధితుల కుటుంబాలకు భారత్ సంఘీభావం తెలియజేస్తోంది.

అఫ్ఘనిస్తాన్‌లో శాంతి నెలకొనే దిశగా సత్వరం శాశ్వతమైన, సమగ్రమైన కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి రావాల్సిన అవసరాన్ని మేము పునరుద్ఘాటిస్తున్నాం.

ఇలాంటి దాడులకు పాల్పడుతున్న ఉగ్రవాదులకు ఆశ్రయమిచ్చే కేంద్రాలను మూసివేయాలని భారత్ ఎంతో కాలంగా గట్టిగా పోరాడుతోంది.

అఫ్ఘనిస్తాన్ ప్రజలకు భారత్ సంఘీభావం ప్రకటిస్తోంది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ధైర్యసాహసాలతో పోరాడుతున్న అఫ్ఘన్ బలగాలకు అభివందనం చేస్తోంది."

**న్యూఢిల్లీ**

**మే 05, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.